సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్ర - కాకినాడ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వచ్చేనెల మూడవ తేదీన కాకినాడ రానున్న సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లను కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు గురువారం పర్యవేక్షించారు. ఆర్ఎంసి గ్రౌండ్ ఆవరణను అధికారులతో కలిసి పరిశీలించారు.

ముఖ్యమంత్రి రాక సందర్భంగా అక్కడ చేపట్టాల్సిన పనులపై అధికారులకు సూచనలు ఇచ్చారు. సీఎం పాల్గొనే బహిరంగ సభా స్థలి వద్ద చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ఆ ప్రాంతంలో కార్పొరేషన్ పరంగా చేపట్టాల్సిన పారిశుధ్యం, ఇతర పనులపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగ నరసింహారావు మాట్లాడుతూ పింఛన్ సొమ్మును రూ.2750 నుంచి రూ. 3,000 పెంపు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కాకినాడ నుంచి ప్రారంభిస్తారన్నారు. ముత్తా గోపాల కృష్ణ వారధి, రాగిరెడ్డి కళాక్షేత్రం, స్కేటింగ్ రింక్‌లను కూడా సీఎం ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నగరపాలక సంస్థ ఎస్ఈ పి సత్య కుమారి, డీసీపీ హరిదాస్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, ఉద్యాన సహాయ సంచాలకులు టీవీ శిరిల్, ఈఈ మాధవి, శానిటరీ సూపర్వైజర్లు జిలాని, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో దురహంకార పాలన

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి విమర్శ

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్రంలో దురహంకార పాలన సాగుతోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించిన ఆమెకు జిల్లా బిజెపి అధ్యక్షుడు యాళ్ల దొరబాబు ఆధ్వర్యంలో వేలాది మంది ఘనస్వాగతం పలికారు.

అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. టీటీడి చైర్మన్ అన్యమతస్తుడిని నియమిస్తే బిజెపి మాత్రమే ప్రశ్నించిందని భక్తుల విరాళాలు కూడా దారి మళ్ళిస్తే బిజెపి మాత్రమే ప్రశ్నించిందని అన్నారు. పంచాయతీ నిధులు దగ్గర నుంచి ఇసుక మాఫియా వరకు బిజెపి మాత్రమే ప్రశ్నించిందని, మిగిలిన పార్టీలు మాట్లాడే పరిస్థితి లేదని తెలిపారు. రెండు, మూడు నెలలలో ఎన్నికలు రానున్నాయని, ఈ జోష్ కొనసాగించాలని కోరారు. నరేంద్ర మోడీ సుపరిపాలన అందిస్తున్నారని, వెనుకబడిన తరగతుల వారికి అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అయ్యాజీ వేమ, వేటుకూరి సూర్య నారాయణ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాథ్ రాజు, జిల్లా అధ్యక్షుడు దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు చెవిలో పువ్వుతో నిరసన

విశాలాంధ్ర - మండపేట : మండపేట మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుధ్య నిర్వహణ ఒప్పంద కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం మూడో రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్లను అంగీకరించ డంలో ప్రభుత్వం ఎలాంటి స్పందన చూపించ డం లేదంటూ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు.

మండపేటలో గురువారం వినూత్న రీతిలో పారిశుధ్య నిర్వహణ కార్మికులు చెవిలో పువ్వుతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల ముందు తమను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నిక అయిన అనంతరం తమ చెవుల్లో పువ్వులు పెట్టారని ఎద్దేవా చేశారు. పారిశుధ్య ఒప్పంద కార్మికుల సంఘం నాయకులు బంగారుకొండ, కొమారపు నరేంద్ర కుమార్ మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న సమయంలో వైసీపీ అధికారం చేపడితే ఒప్పంద కార్మికులు అందర్నీ పర్మినెంట్ చేస్తామని వైయస్ జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ఆ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం తమ గోడు ప్రభుత్వానికి పలుసార్లు విన్నవించినా పెడచెవిన పెట్టారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే తమకు న్యాయం జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పారిశుధ్య కార్మికుల సంఘం నాయకులు కాటే విజయ్ కుమార్, వారా నాగేంద్ర ప్రసాద్, ఇంజుమళ్ళ చిన్ని, మట్టా వినోద్ కుమార్, పెందుర్తి లోవరాజు, రాగోలు చిరంజీవి, తరపట్ల దయానంద రావు, ధూళి రమేష్, సరాకుల అశోక్ కుమార్, బంగారు అన్నవరం, వారా కామేశ్వరి, మడికి హేమలత, సవరపు సరోజిని, కార్మికులు పాల్గొన్నారు.

చిన్నారులకు శోభిత్ గుప్తా అభినందనలు

విశాలాంధ్ర - రాజోలు : కేంద్ర ప్రభుత్వ ప్రభారీ ఆఫీసర్ శోభిత్ గుప్తా గురువారం రాజోలు మండలం పొదలాడ గ్రామంలో జరిగిన వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పొదలాడ శాంతినికేతన్ పాఠశాల

విద్యార్థులు వివిధ జాతీయ నాయ కుల వేషధారణలో అలరించారు. చిన్నారులను ఆయన అభినందించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడలి సత్యనారాయణ, ఎంపీడీఓ నిమ్మగడ్డ బాలాజీ, ఈఓపిఆర్డీ గిడ్ల భీమారావు, కార్యదర్శి బి. కృష్ణ, బి. నాగరాజు, బిజెపి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం చేసిన జగన్

ఫరిజల్లిపేటలో ఇళ్లస్థలాల పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర - రాజానగరం : పేదల సొంతఇంటి కలను సాకారం చేసిన ఘనుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ అని తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. మండలంలోని ఫరిజల్లిపేటలో పార్టీ

కన్వీనర్ దూలం పెద్ద అధ్యక్షతన అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లస్థలాల పట్టాలు పంపిణీ గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు కేటాయించిన ప్రాంతంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇంటి నిర్మాణం కోసం లబ్ధిదారులకు త్వరలో హౌసింగ్ లోన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఫరిజల్లి పేటలో 186 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పవన్ కుమార్, ఎమ్మెల్యే సతీమణి జక్కంపూడి రాజశ్రీ, పార్టీ మండల కన్వీనర్ దూలం పెద్ద, ఎంపీపీ మందారపు సీతారత్నం వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో సీతానగరం గ్రామంలోని పువ్వాడ అచ్చమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మండల విద్యాధికారి స్వామి నాయక్

ఆధ్వర్యంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, జెడ్పీటీసీ చలమల వెంకటలక్ష్మి ముఖ్య అతిథులుగా జగనన్న విద్యా కానుక ట్యాబ్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో విద్యకు పెద్ద పీట వేస్తూ అనేక మార్పులు నాడు నేడు పథకం క్రింద తెచ్చి ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు డాక్టర్ బాబు, రైతు భరోసా చైర్మెన్ వలవల వెంకటరాజు, సర్పంచ్ కె ముత్యాలు, సతీష్ బాబు నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించకుంటే ఎన్నికల్లో బుద్ధి చెబుతాం

- ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు
- 9వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె
- జగన్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాడతాం

విశాలాంధ్ర -రాజమండ్రి : సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ 9వ రోజు సమ్మె నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సమ్మె శిబిరానికి ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు హాజరై మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎవరి ప్రమేయం లేకుండానే కడుపుకాలి సమ్మె పోరాటంలోకి వచ్చారని, జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్లే సమ్మె చేయాల్సి వచ్చిందని, అందుకు పూర్తి బాధ్యత జగన్మోహన్ రెడ్డి వహించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు చేసే పని పూర్తి కాలమైనా, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నా పార్ట్ టైం, డైలీ వేజ్, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ పేర్లతో రాష్ట్ర ప్రభుత్వమే సమగ్ర శిక్ష ఉద్యోగులను శ్రమదోపిడి చేస్తుంటే పోరాడక ఏం చేస్తారని జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 70 శాతం అక్షరాస్యత సాధించడంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల పాత్ర కీలకమైందని, తక్షణం సమగ్ర శిక్ష ఉద్యోగు లందరికీ బేషరతుగా రెగ్యులర్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు జరిగేంత వరకు పోరాటం నిర్వహించాలని ఉద్యోగు లకు పిలుపునిచ్చారు.

సమ్మెకు మద్దతుగా ఏఐటీయుసి జిల్లా కన్వీనర్ కుంద్రపు రాంబాబు, జట్లసంఘము ప్రధాన కార్యదర్శి సప్ప రమణ సిపిఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, మహిళా సమాఖ్య సీనియర్ నాయకులు సేపని రమణమ్మ ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు ఎం.రఘునాథ్, డి.వంశీకృష్ణంరాజు, పి.దుర్గాప్రసాద్, పూసల రావు, వెంకట్, ఆర్.వెంకట్రావు, ప్రవీణ్, మోహిని, హైమవతి, నిర్మల జ్యోతి, ప్రియదర్శిని, దుర్గ, కోటేశ్వరి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

పేద, మధ్య తరగతి వర్గాలకు ఆరోగ్యశ్రీ భద్రత

- రూ.25 లక్షల వరకు ఆరోగ్య వైద్య చికిత్సకు భరోసా

- కలెక్టర్ కె. మాధవీలత

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : అందరికీ మెరుగైన వైద్య సేవలు, ఆరోగ్య భద్రత పెంచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం కింద రూ.25 లక్షల వరకు పరిమితిని పెంచినట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత పేర్కొన్నారు. గురువారం రాజేంద్రనగర్ 3, 4 సచివాలయాల పరిధిలో ఆరోగ్యశ్రీ పథకం కార్డు లను లబ్ధిదారులకు కలెక్టర్

అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.మాధవీ లత మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన ప్రతి ఒక్క కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకు కేవలం పేద వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఆరోగ్యశ్రీ పథకం వార్షిక ఆదాయం నేడు రూ.5 లక్షల వరకు పొందుతున్న మధ్యతరహా కుటుంబాలకు వర్తింప చెయ్యడం జరుగుతోందని అన్నారు. సంబంధిత యాప్ లో ఒక కుటుంబ సభ్యులు డేటా ఎంట్రీ చెయ్యడం వల్ల భవిష్యత్తు లో వైద్య సేవలు అందించే సమగ్ర వైద్య, ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉండే అవకాశం ఉందన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ పి. ప్రియాంక, ఆర్ ఎమ్ సి హెల్త్ అధికారి డాక్టర్ వి. వినూత్న, ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేగేశ్వరపురం సచివాలయం-2లో వైద్యశాఖ టాస్క్‌ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర- తాళ్ళపూడి : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ టాస్క్‌ఫోర్స్ సభ్యులు గురువారం వేగేశ్వర పురంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్థానిక సచివాలయం పరిధిలో డి.పి.ఎం.ఓ డాక్టర్ అభిషేక్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా గణాంక అధికారి

కుమార్ స్వామి, డి.పి.ఎచ్.ఎం.ఓ వసంతలక్ష్మి, డి.పి.ఓ సంధ్యరెడ్డి, డేటా మేనేజర్ రామకృష్ణతో కూడిన బృందం గ్రామంలోని గర్భిణీ ల ఎంసిపీ కార్డులు, చిన్న పిల్లలకు టీకాల నమోదు రికార్డులను పరిశీలించారు. 19 ఏళ్ళ లోపు పిల్లలకు హెచ్‌బి పరీక్షలు నిర్వహించి పాత రికార్డు లతో సరిపోల్చి చూశారు. ఈ కార్యక్రమంలో పి.ఎచ్.సి. డాక్టర్ నిశాంత్, డాక్టర్ హారిక గుప్తా, సి.ఎచ్.ఓ ఎం. వెంకటేశ్వరరావు, సిబ్బంది భాగ్యలక్ష్మి, రాయ్, సుమశ్రీ, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర - ఆలమూరు : మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993-94లో పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు ఎస్‌జెఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్నత స్థాయిల్లో స్థిరపడ్డ వారంతా బడి ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఒకరి యోగక్షేమాలు మరొ కరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆనాటి గురువులు సత్య నారాయణమూర్తి, సుబ్రహ్మణ్యం, దేవుళ్ళు, సోమయాజులు, మనోహరం, ఏడుకొండలును ఘనంగా సత్కరించి పాదపూజ చేసి ఆశీర్వాదం తీసుకున్నారు.

అథ్లెటిక్స్‌లో రాణించిన నాగబాబు

అభినందించిన కమిషనర్ నాగ నరసింహారావు

విశాలాంధ్ర - కాకినాడ : ఛాంపియన్ షిప్- 2023 పోటీల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సబ్ యూనిట్ అధికారి యాతం నాగబాబును నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు గురు

వారం అభినందించారు. కాకినాడ జిల్లా నుంచి పోటీల్లో పాల్గొన్న నాగబాబు 200, 400, 800 మీటర్ల పరుగు పందెంలో మూడు విభాగాల్లోనూ ప్రథమ స్థానంలో నిలిచి మూడు బంగారు పతకాలు సాధించారు. 4×100 మీటర్లలో కాంస్య పతకం సాధించారు. ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకు ముంబైలో జరిగే 43వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలకు కూడా ఆయన ఎంపికయ్యారు. 2013 నుండి 2023 వరకు జరిగిన వివిధ జాతీయ ఇండియా మాస్టర్ అథ్లెటిక్స్ ఓపెన్ మీట్ నందు పరుగు పందెం 100. 200, 400, 800. 1500 మీటర్ల & రిలే వివిధ విభాగములలో పాల్గొని ఇప్పటి వరకు మొత్తం 60 పతకాలు సాధించిన నాగబాబును కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. గోల్డ్ మెడల్స్ సాధించడం ద్వారా నాగబాబు కాకినాడ ప్రతిష్టను మరింత పెంచారని కమిషనర్ నాగ నరసింహారావు పేర్కొన్నారు.

ఎంపీడీవో జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు 50వ జన్మదిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ క్రాంతి సుధాకర్, మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఈవోపిఆర్డి కాశీ

విశ్వనాథ్, ఏపీవో కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

రూ.8.4 కోట్లతో రెల్లిపేటలో క్వార్టర్ల నిర్మాణం

విశాలాంధ్ర - కాకినాడ : జగన్నాథపురం 23వ డివిజన్ రెల్లిపేటలో రూ.8.40 కోట్ల కార్పొరేషన్ నిధులతో పారిశుధ్య కార్మికుల కోసం క్వార్టర్స్ నిర్మాణం జరుగుతోందని సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి చెప్పారు. క్వార్టర్స్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ద్వారంపూడి

గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. శిథిలావస్థకు చేరిన క్వార్టర్స్‌ను తొలగించి చక్కని సదుపాయాలతో రూ.8.4 కోట్లు వెచ్చించి పునఃనిర్మాణం చేపట్టామన్నారు. త్వరగా వీటి నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసి ఫిబ్రవరి నాటికల్లా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. సుమారు 42 పారిశుధ్య కార్మికుల కుటుంబాలు నివాసం ఉండేందుకు వీలుగా జీ ప్లస్ వన్ విధానంలో ఈ నిర్మాణం జరుగుతోందన్నారు. విద్యుత్, ప్లంబింగ్, టైల్స్ పనులను కూడా త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే ద్వారంపూడి వెంట నగరపాలక సంస్థ డిఈ లోవరాజు, మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ మీసాల దుర్గాప్రసాద్, రెల్లిపేట పెద్దలు ఆయన వెంట ఉన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - కరప : కరప మండలం వాకాడ, పెనుగుదురు, గ్రామాల్లో 50 మంది లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పంపిణీ చేసినట్టు ఎంపీడీవో కే. అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజారోగ్య రక్షణకు పది లక్షల రూపాయలు ఆరోగ్యశ్రీ ద్వారా అందించే వారని, నేడు ప్రభుత్వం దీనిని సవరించి 25 లక్షల రూపాయలకు పెంచిందన్నారు. కరప మండలంలో ఆరోగ్యశ్రీ కార్డులు ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఈ కేవైసీ పూర్తి చేసిన పెనుగుదురు, వాకాడ గ్రామాల లబ్ధిదారులకు రూరల్ మండలం త్వరగా పరిషత్‌లో గురువారం ఆయా గ్రామాల సర్పంచ్లు రెడ్డిపల్లి వెంకట మాధవి రమేష్, అడబాల సత్యప్రసాద్, బిరుడ శ్రీనివాస అప్పారావు తదితరుల ఆధ్వర్యంలో కన్నబాబు చేతుల మీదుగా ఆరోగ్యశ్రీ కార్డులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొగాకు రైతులకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: పొగాకు రైతులకు నిరంతరంగా తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరా చేయాలని తుపాను వల్ల దెబ్బతిన్న పొగాకు రైతులకు రుణాలు రీ షెడ్యూల్ చేయాలని దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం రైతు

సంఘం అధ్యక్షుడు కరటూరి శ్రీనివాస్ గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావును కోరారు. దేవరపల్లిలో గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో పొగాకు రైతులు ఎమ్మెల్యే తెల్లారి వెంకటరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలుటూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ తుపాను కారణంగా పొగాకు పంటలు దెబ్బతిన్నాయని దీనివలన రైతుల ఎంతో నష్టపోయారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పొగాకు పంటకు తీసుకున్న రుణాలు రీ షెడ్యూలు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ రైతు సమస్యలను అధికారులు ప్రభుత్వ దృష్టికి తెచ్చి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకుడు సింహాద్రి ధర్మావతార, కొండబాబు, దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం రైతు నేతలు పాల్గొన్నారు.

కరప ఎస్సైగా రామకృష్ణ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - కరప : కరప మండలం ఎస్సైగా పనిచేసిన నౌడు రామకృష్ణ బదిలీపై గండేపల్లి మండలం వెళ్లడంతో ఆయన స్థానంలో పెదపూడి మండలంలో పనిచేస్తున్న టి.రామకృష్ణ కరప ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరప మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని,

అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపుతామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించే విధంగా ప్రజలను అవగాహన కల్పిస్తామన్నారు.

సంక్షేమ పథకాలతో పేద కుటుంబాల్లో ఆనందం

విశాలాంధ్ర - పెదపూడి : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా పేదరికమే ప్రామాణికంగా తీసుకుని అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద కుటుంబాల్లో

ఆనందం వెల్లివిరుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. వేంద్ర గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. దీంతో మండలంలోని గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయ్యింది.. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ఏ కుటుంబం ఎంత మేర లబ్ది పొందిందో వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మ ఒడి, రైతు భరోసా, గ్రామ వలంటీర్ వ్యవస్థ, గ్రామ సచివాలయం వ్యవస్థ, ఫ్యామిలీ ఫిజిషియన్. మొదలగు ప్రభుత్వ పథకాలు దేశంలోనే ఏ రాష్ట్రంలో ఎక్కడ ఇంతవకు అమలు చేయలేదన్నారు. అలాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశ చరిత్రలో ఒక చారిత్రాత్మక రికార్డు నెలకొల్పారన్నారు. గ్రామ వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి జగన్ ప్రజలు మన్ననలు పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి, జెడ్పిటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు, స్థానిక సర్పంచు కోసూరి వాసు, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, పైన సొసైటీ డైరెక్టర్ పేపకాయల సూర్యనారాయణ(డీటీఎస్), మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నర్ల సాంబమూర్తి, ఎస్సీ సెల్ ప్రతి నిధులు రొక్కాల సత్తిబాబు, కోసూరి సూరిబాబు, కోసూరి సతీష్, మండపల్లి సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

దేశ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసిన ఘనత కాంగ్రెస్‌దే

విశాలాంధ్ర-దేవరపల్లి: భారతదేశ ప్రజలతో మమేకమై దేశం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని డిసిసి మాజీ అధ్యక్షులు ఎండి రఫీ ఉల్లా బేగ్ మార్టిన్ లూథర్ అని పేర్కొన్నారు దేవరపల్లి మండలం దుద్దుకూరులో గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కాకల శ్రీ హరిబాబు

స్వగృహం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 138 సంవత్సరాలు పూర్తి అయ్యిందని ఈ కాలంలో కాంగ్రెస్ పార్టీ దేశ సర్వతోముఖాభివృద్ధికి ఎంతో కృషి చేసిందని అన్నారు. ఏఐసీసీ సభ్యులు అమర్ జీహాబేగు మాట్లాడుతూ భారతదేశంలో శాస్త్ర సాంకేతిక రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత రాజీవ్ గాంధీదేనని అన్నారు. జనసం కోసం ప్రాణాలర్పించిన ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వంటి మహనీయులు కాంగ్రెస్ పార్టీ నుండి పుట్టిన వారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిసాన్సల్ ఉపాధ్యక్షుడు కాకర్ల శ్రీహరిబాబు దేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెలగా రామకృష్ణ, ఫ్రాన్సిస్, కాంగ్రెస్ పార్టీ నేతలు చాపల వెంకటేశ్వరరావు, పాలకుర్తి ప్రభాకర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కాకర్ల అంబారావు సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-దేవరపల్లి: స్వాతంత్ర్య సమరయోధుడు కాకర్ల అంబారావు సేవలు చిరస్మరణీయమని పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథరన్ పేర్కొన్నారు. దేవరపల్లి మండలం దుద్దుకూరులో గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు కాకర్ల

అంబారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కాకర్ల శ్రీహరిబాబు తన సొంత నిధులతో కాంగ్రెస్ పార్టీ ప్రచారరథాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆయన ఇంటి వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముందుగా కాకర్ల అంబారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథరన్, ఏఐసీసీ సభ్యురాలు అమర్ జా బేగం, డిసిసి మాజీ అధ్యక్షుడు ఎండి రఫీ వల్ల బేగ్ జండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలగా రామకృష్ణ, నల్లజర్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం. ఫ్రాన్సిస్, పార్టీ నేతలు చాపల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా ఆదర్శప్రాయం

విశాలాంధ్ర - గోపాలపురం : ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న మదర్ థెరిసాను ఆదర్శంగా తీసుకొని దాతలు ముందుకు రావాలని క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్షియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్ వెస్లీ తెలిపారు. గురువారం మండలం లోని సాగిపాడులోని లెప్రసీ

కాలనీలో కేజే ఫౌండేషన్ చైర్పర్సన్ డాక్టర్ కె. రాబిన్ పాల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 22 మంది కాలనీలోని వారికి కంటి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ సమాజంలోని ఏ ఒక్కరూ తృణీకరిచబడినవారు కాదని, యేసు క్రీస్తు ప్రభువు నకు కలిగిన మనసుతో వీరి పట్ల ప్రేమ చూపించి ఆదుకోవాలని కోరారు. అనంతరం క్రిస్మస్ సందర్భాన్ని పురస్కరించుకొని లెప్రసీ కాలనీలోని మహిళలకు నూతన వస్త్రాలు డాక్టర్ కే రాబిన్ పాల్, జాన్ వెస్లీ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్ టి ఓ, డీ. గంగాధర్, పాస్టర్ ఎం. ప్రసాద్, పెనుమాక. రామ్మోహన్ రావు, కే. మాణిక్యం పి. రూఫస్ కుమార్, ఐ వి రావు, నాని పాల్గొన్నారు.

సత్యానందానికి డాక్టరేట్

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి మండలం రామవరం ఎస్ఎంఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో డ్రాయింగ్ టీచర్‌గా పని చేస్తున్న మందపల్లి సత్యానందానికి భువనేశ్వర్‌లో ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రదానం చేశారు. ఈ

సందర్భంగా సత్యానందం మాట్లాడుతూ డ్రాయింగ్ విభాగంలో మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ పూర్తి చేసి గత 20 ఏళ్లుగా ఎంతోమంది చిన్నారులకు శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. ఢిల్లీకి చెందిన చారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ బుధవారం ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించి అభినందించారని సత్యానందం తెలిపారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

విశాలాంధ్ర - తాళ్ళపూడి : ఏ.పి.అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె 17వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా తాళ్ళపూడి మండల ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో



అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సి.ఎంకు పోస్ట్‌కార్డులు పంపి నిరసన తెలిపారు. తమ న్యాయమైన కోర్కెలు నెరవేరే వరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. పలు గ్రామాల నుండి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

విద్యా విజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

విశాలాంధ్ర -గోకవరం : గోకవరంలోని సుదీర్ఘ చరిత్ర కలిగిన రాజా పబ్లిక్ స్కూల్లో 44వ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ యు వి శివ నాగబాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజా పబ్లిక్ స్కూల్లో విద్యార్థులచే ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు బాగున్నాయని



ఇందులో ఆయన మెచ్చుకొని రెండు ప్రాజెక్టులకు చేసిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందుతుందని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం రాజా పబ్లిక్ స్కూల్ చైర్మన్ పి. సూర్యప్రకాశరావు, ప్రిన్సిపాల్ పి రమా నాగమణి ఎస్ఐను పూల మాలలు, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో జై కిసాన్-జై భారత్

విశాలాంధ్ర ఏలూరు:స్మార్ట్ లివింగ్ జై కిసాన్ -జై భారత్ ప్రోగ్రాంలో భాగంగా స్థానిక శాంతినగర్ శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది వట్లూరులో గల పంట పొలాలను, రైస్ మిల్లును, సందర్శించి వ్యవసాయం, రైతుల పనితీరు తదితర అంశాలను ఆసక్తిగా పరిశీలించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి శివకుమారి తెలిపారు. సేద్యం పట్ల ప్రత్యేక అవగాహన, పాఠ్యాంశాలకు సంబంధించిన అనేక విషయాలను ఆచరణాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం తదితర అంశాలలో విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. సభలో జోనల్ అకడమిక్ డీన్ జే. సంజీవ్ కుమార్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్ల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జి లక్ష్మణ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు గల అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని గురువారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు గత 17 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం భాదాకరం అన్నారు. కొన్ని ప్రాంతాల్లో దీక్షా శిబిరాలపై దాడులు చేయడం ప్రజా స్వామ్యంలో మంచి విధానం కాదని హితవు పలికారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రికి 12 ప్రశ్నలు

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం అభివృద్ధికి గత ఎన్నికల్లో జగన్ ఇచ్చిన హామీల అమలుపై భీమవరం పర్యటనకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు 12 ప్రశ్నలు సంధించారు. ఈ సందర్భంగా గురువారం భీమవరంలో జరిగిన మీడియా సమావేశంలో కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ టిడ్కో గృహాలను ఉచితంగా ఇస్తానన్న హామీ ఏమయ్యిందని ప్రశ్నించారు. యనమదుర్రు డ్రైన్ ప్రక్షాళన చేస్తానన్నారు, నాలుగు వంతెనలకు అప్రోచ్ రోడ్లు నిర్మిస్తానన్నారు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సురక్షిత త్రాగునీటి సరఫరాకు సేకరించిన భూముల్లో జగనన్న ఇళ్లు కట్టి కలుషితం చేస్తున్నారు దీనికి జవాబివ్వాలని డిమాండ్ చేశారు. యూనిట్ విద్యుత్ రూపాయిన్నరకు ఇస్తామన్న వాగ్దానం ఏమయ్యిందని, పట్టణంలో ఫ్లై ఓవర్స్ నిర్మిస్తామన్నారు ఏమయ్యాయని కోళ్ల నిలదీశారు. వీరవాసరం ఎంపిపి, జెడ్పీటీసీ స్థానాల్లో వైకాపా ఓటమి కారణంగానే అభివృద్ధికి నోచుకోలేదని ప్రజలు నిగ్గదీస్తున్నారని సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు విద్యులోతి రాఘవులు, పంతం సతీష్, గంటా త్రిమూర్తులు, గురుమూర్తి, రబ్బాని, నౌషద్ కోళ్ల సీతారాం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు మానవతా సంస్థ సాయం

విశాలాంధ్ర- ఉంగుటూరు: సమాజ సేవతో పాటు, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో మానవతా సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి సుబ్బారావు అన్నారు. ఇటీవల అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబాలకు ఉంగుటూరు మండల మానవత సంస్థ ఆధ్వర్యంలో గురువారం పదివేల రూపాయలు అందజేశారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులు ఇర్లపాటి వెంకటలక్ష్మి, బలమూడి శశిరేఖ, కారేం సుబ్బలక్ష్మిలకు అందజేశారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జిల్లా నాయకుడు సాగిరాజు జానకిరామ రాజు, రీజనల్ చైర్మన్ పుప్పాల గోపి, ఆశాఖ మండల అధ్యక్షులు గంజి రవి కుమార్, పిళ్ళా రామ కృష్ణ, మందా జయలక్ష్మి, కొండెడ్డి సర్వేశ్వరరావు శీతల సత్యనారాయణ అడపా శీను, కోనే వీరవెంకట సత్యనారాయణ, గణేష్ కాలి మంగన్న, తాతారావు పాల్గొన్నారు.

వర్జీనియా పొగాకు తోటలు పరిశీలన

విశాలాంధ్ర - గోపాలపురం : మిగ్ జామ్ తుఫాను వలన నష్టపోయిన వర్జీనియా పొగాకు తోటలను రీజినల్ మేనేజర్ ఎం. ఆదిశేషయ్య, సి టి ఆర్ ఐ శాస్త్రవేత్తలు పరిశీలించారు. గురువారం మండలంలోని పొగాకు బోర్డు ఆధ్వర్యంలో చిన్నాయగూడెం, యాదవోలు, వెదుళ్ళకుంట, వేళ్ళ చింతలగూడెం, కోమటికుంట గ్రామాలలో, వర్జీనియ పొగాకు తోటలను పరిశీలించారు. సిటిఆర్ఐ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వర్జీనియా పొగాకు రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. మిగ్‌జాం తుఫాన్ వల్ల, వర్జీనియ పొగాకు పంటకు, మానుమచ్చ, నల్ల కాడ, మొక్క ఎండిపోవడం, ఆకు ముడత తెగులు, బొబ్బ తెగులు.వచ్చిన మొక్కలకు రెడ్, మిల్ రెండు మిల్లీ గ్రాములు,10 లీటర్ల నీళ్లలో కలిపి పిసికారి చేయాలన్నారు. ఆకు ముడత, రసం పీల్చు పురుగులకు, కాన్ఫిడర్ 2.5 ఎమ్ఎల్, ఆక్తారా త్రీ ఎంఎల్,, పది లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. అని సూచించారు. వర్జీనీయ పొగాకు పంట ,నష్టపోయిన రైతాంగానికి, తగిన సూచనలు సలహాలు పాటించాలని శాస్త్రజ్ఞులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ పి. హేమస్మిత, సి టి ఆర్ ఐ. శాస్త్రవేత్త సుబ్బయ్య, జె. రఘురామదాసు, శ్రీధర్ రెడ్డి, కళ్యాణ్ రామ్, మీన, శ్రీనివాస్, పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం, సంగాయ గుడెం గ్రామంలో నివసిస్తున్న తొర్లపాటి రాజు ఇల్లు దగ్ధం అయింది. విషయం తెలిసిన తక్షణమే జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు స్పందించి గురువారంసాయంత్రానికి ఘటనా స్థలానికి చేరుకొని భాధితులను పరామర్శించి వారికి జనసేన, టీడీపీ రెండు పార్టీల తరఫున ఆర్థిక సహాయంగా రూ. 12,000 నగదు అందించి భవిష్యత్తులో ఆ కుటుంబానికి ఎలాంటి సహాయం కావాలన్నా తన వంతు సాయం చేస్తానన్నారు. వీరితో దేవరపల్లి మండల అధ్యక్షులు కాట్నం గణేష్ యాదవోలు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు అనిశెట్టి శ్రీను సంగాయగూడెంసర్పంచ్ కరుటూరి ఉషా రాణి దేవరపల్లి పొగాకు బోర్డ్ రైతు సంఘం అధ్యక్షుల కరుటూరి శ్రీనివాస్చిన చిన్నాయగూడెంగుడెం టీడీపీ వైజ్ ప్రెసిడెంట్ జుజ్జవరపు సూర్యచంద్రం సంగాయగుడెం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు గాజుల రవి మరియు పార్టీ శ్రేణులు సోమిసెట్టి శ్రీను, పంపన యేసు, గోతం నాగరాజు, కర్తాక సురేష్, కాటూరి సురేష్, తొర్లపాటి శ్రీను, సామిసెట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దేవంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర,తాళ్లపూడి: తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామం లో తాళ్లపూడి మండల ప్రెసిడెంట్ సాయన సుబ్బారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ అభ్యర్థిగా ఆశావాహులు, తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణ కుమారి హాజరు అయ్యి కాంగ్రెస్ పార్టీ జండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమం లో కొవ్వూరు మండల ప్రెసిడెంట్ జొన్నకూటి రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గెడ్డం సాయిబాబా, కొటిదెల శ్రీనివాస్, కొయ్యే వెంకిటేరావు, బి సి సెల్ నాయకులు సత్యన్నారాయణ, బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు

సీఎం జగన్ పర్యటన విజయవంతం చేయాలి

శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్‌రాజు

విశాలాంధ్ర భీమవరం:ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించి, విజయ వంతంచేయాలని జిల్లా యంత్రాంగాన్ని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు కోరారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి భీమవరం బహిరంగ సభలో పాల్గొని విద్యార్థులకు విద్యా దీవెన నిధులను విడుదల చేయనున్నారు. గురువారం ఈ సందర్భంగా హెలిప్యాడ్, సభావేదిక ప్రాంతాలను రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద రాజు, రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యు లు గ్రంధి శ్రీనివాస్, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు ఎమ్మెల్సీ తలశిల రఘురాం, శాసన మండలి సభ్యులు కవురు శ్రీనివాస్, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి తో కలసి శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి. శ్రీనివాస రాజు, యంబిసి చైర్మన్ పెండ్ర వీరన్న, డిసిసిబి చైర్మన్ పివియల్ నరసింహా రాజు, జిల్లా రెవిన్యూ అధికారి బి శివన్నారా యణ రెడ్డి,ఆర్డీవోలు కె శ్రీనివాసులు రాజు, యం అచ్యుత అంబరీష్, కె చెన్నయ్య, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) , అధికారులు, పురపాలక సంఘం కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర -భీమవరం:పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు జన్మదిన వేడుక సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరు కార్యాలయం వశిష్ట వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు కె శ్రీనివాసులు రాజు, యం అచ్యుత అంబరీష్, కె చెన్నయ్య,జిల్లా వివిధ శాఖల అధికారుల సమక్షంలో జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి చేత కేకును కట్ చేయించి, పూల పూల బోకేలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియచేశారు.అనంతరం జిల్లా కలెక్టరు ఛాంబర్ నందు శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసా పురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద రాజు, రాష్ట్ర ప్రభుత్వ విఫ్, స్థానిక శాసన సభ్యులు గ్రంధి శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు కవురు. శ్రీనివాస్, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి. శ్రీనివాసరాజు,యంబిసి చైర్మన్ పెండ్ర.వీరన్న,డిసిసిబి చైర్మన్ పివియల్ నరసింహారాజు, పాలకొల్లు నియోజకవర్గం ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), నరసాపురం పురపాలక సంఘం చైర్పర్సన్ బర్రి శ్రీవెంకట రమణ, తదితరులు కలిసి పూల బోకెలు అందించి జిల్లా కలెక్టరుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

నాగబుజ్జి సేవలు అభినందనీయం

విశాలాంధ్ర పెంట పాడు : తాడేప ల్లిగూడెం క్రీస్తు సంఘంసువార్తికులు, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా సహాయ కార్యదర్శి రొక్కాల నాగ బుజ్జి సేవలు అభినంద`నీయం అని పాలకొల్లు క్రీస్తు సంఘం సువార్తికులు ఎస్ ఎబి నేజర్ అన్నారు. 60 వసంతాల పాలకొల్లు క్రీస్తు సంఘ సువార్త పరిచర్య వేడుక స్థానిక సువార్తికులు ఎస్. ఎబినేజర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది.రొక్కాల నాగ బుజ్జి కి జ్ఞాపిక , నూతన వస్త్రాలు అందజేసి ఎస్. ఎబినేజర్ , ఎస్.ఎలైజా వివేక్ సన్మానించారు. సువార్తికులు బ్రదర్ ఎస్. ఏలియాను జ్ఞాపకము చేసుకుంటూ ఎస్ ఏలియా చేసిన సేవలను సువార్తికులు అందరూ కొనియాడారు. క్రీస్తు సంఘములు అభివృద్ధి చెందాలని అందరికీ మంచి జరగాలని రొక్కాల నాగ బుజ్జి, మాట్లాడుతూ నన్ను ఇంత ఘనంగా సన్మానించినందుకు సంతోషం గా ఉందని తెలిపి, విశ్వాసుల కొరకు ప్రార్థన చేశారు.ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ , ఒరిస్సా రాష్ట్రంలో పనిచేస్తున్న 60 మంది క్రీస్తు సంఘము సువార్తికలకు జ్ఞాపికాలు , నూతన వస్త్రాలను అందజేసి ఘనంగా సన్మానించారు. వేల సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

సామాజిక సాధికారతకు పెద్దపీట

విశాలాంధ్ర - కలిదిండి: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సామాజిక సాధికారతకు పెద్దపీట వెసున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ అన్నారు. గురువారం మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ బీసీలకు అధిక ప్రాధాన్యత వైసీపీ ఇస్తుందన్నారు. ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, వైస్ చైర్మన్ బత్తిన కిషోర్, పాలకమండలి సభ్యులకు అభినందనలు తెలిపారు. తొలుత మార్కెట్ యార్డ్ సెక్రటరీ వరలక్ష్మి చైర్మన్, సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, రాష్ట్ర హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ డైరెక్టర్ గంట సంధ్య, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, సర్పంచి మసిముకుల మారుతీ ప్రసన్న, ముదినేపల్లి, మండవల్లి, కైకలూరు ఎంపీటీసీలు రామిశెట్టి సత్యనారాయణ, పెద్దిరెడ్డి. రామ దుర్గాప్రసాద్, అడవి కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు తిరుమాని. రమేష్, సర్పంచులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ బడ్జెట్ సమావేశం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో, మండల పరిషత్ బడ్జెట్ సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కుండా అన్నపూర్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 2023-24 సంవత్సరానికి సంబంధించిన సవరణ బడ్జెట్ మరియు 2024-25 సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌ను ఎంపీడీఓ నాతి బుజ్జి సభకు వివరించారు. ఈ సందర్భంగా 13,44,820 రూపాయల ఆదాయం అంచనా కాగా 13,10,290 రూపాయల వ్యయంతో 34,530 రూపాయల మిగులు బడ్జెట్‌ను ఆమోదించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు వ్యవసాయ శాఖకు సంబంధించిన అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో జడ్పీటీసీ బోనం సాయిబాబా, ఉపాధ్యక్షుడు పెన్మెత్స బంగార్రాజు, ఎంపీటీసి సభ్యులు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

నమ్మక ద్రోహి సీఎం జగన్

టీడీపీ ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

విశాలాంధ్ర - అనపర్తి : రాష్ట్ర రాజకీయాల్లో నమ్మకద్రోహానికి మారుపేరు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తన స్వప్రయోజన, రాజకీయ ప్రయోజనాల కోసం ఎవరినైనా బలిపెట్టడం ఆయన నైజమని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో నల్లమిల్లి మాట్లాడుతూ విశ్వసనీయత అని పదేపదే ఉచ్చరించే జగన్మోహన్ రెడ్డికి 57 నెలల పాలనలో విశ్వసనీయత ఎక్కడా లేదనేది ప్రజలకు స్పష్టంగా తెలిసిందని చెప్పారు. వాలంటీర్లు, అంగన్వాడీలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే పరిస్థితులు నేడు వచ్చాయని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి పార్టీ అత్యధిక స్థానాల్లో డిపాజిట్లు కోల్పోబోతుందని, 165 స్థానాల్లో టిడిపి జనసేన కూటమి విజయం సాధించబోతుందని రామకృష్ణారెడ్డి జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి కర్రి వెంకటరామారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మల్లిడి శ్రీనివాసరెడ్డి, ఒంటిమి సూర్య ప్రకాష్, బాబురావు తదితరులు ఉన్నారు.

నమ్మినవారిని మోసం చేసిన సీఎం జగన్: జ్యోతుల నెహ్రూ

విశాలాంధ్ర - జగ్గంపేట : రాష్ట్రంలో అన్ని వర్గాలను నిర్వీర్యం చేసిన ముఖ్య మంత్రి జగన్ రెడ్డి అని, నమ్మిన వారిని వాడుకుని వదిలి వేయడం జగన్ నైజం అని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆరోపించారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన స్వార్థం కోసం తన అధికారం కోసం తన చెల్లిని, తల్లిని వాడుకుని వదిలేసిన వ్యక్తి జగన్ అన్నారు. జైల్లో ఉన్నప్పుడు పార్టీని బ్రతికించి, చెల్లి పాదయాత్ర తల్లి ప్రజల్లో తిరిగి అధికారం కట్ట బెట్టారన్నారు. వారినే వదిలేశారని అదే నిదర్శనమన్నారు. రైతులను, బీసీలను, అంగన్వాడి వర్కర్లను, ఆశా వర్కర్లను, టీచర్లను, మోసం చేయడమే కాకుండా తను గొప్పగా చెప్పుకునే వాలంటీర్లను కూడా మోసం చేశారన్నారు. ఇటువంటి వ్యక్తి రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక హక్కు లేదని, అందుకే రేపు రాబోయే రోజుల్లో ప్రజలందరూ ఈ ప్రభుత్వాన్ని తిరస్కరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో విజనరీ ఉన్న నాయకుడు చంద్రబాబును, పోరాట యోధుడు పవన్ కళ్యాణ్‌ను ఆశీర్వ దించి టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వాన్ని గెలిపించు కోవాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కొత్త కొండబాబు, ఉన్నారు.

ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలి

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ పట్ల ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వకుండా మొండి వైఖరి వహిస్తుందని అంగన్వాడి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు గురువారం అంగన్వాడి వర్కర్స్ చేపడుతున్న సమ్మె 17వ రోజు చేరుకోవడంతో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు అలాగే సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఉత్తరాల ద్వారా వారి నిరసనలు వ్యక్తం చేశారు. వెట్ట చాకిరీ చేయించుకుని కనీస వేతనాలు అందడంలో ప్రభుత్వ విఫలమైందని వారన్నారు అనంతరం తాసిల్దార్ ప్రసాద్‌కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ నిరసనలో మండల సిఐటియు కార్యదర్శి కేవివి సత్యనారాయణ, అధ్యక్షులు కే నాగేశ్వరరావు, అంగన్వాడీల మండల కన్వీనర్ వి రామలక్ష్మి సెక్టర్ లీడర్లు ఓ సత్యవతి, జి బేబీ రాణి, డి అన్నపూర్ణ, ఐ హేమలత, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి సిహెచ్ సాంబశివకుమార్, సిహెచ్ పద్మాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

(కెకెడి 28 -12- 2023, కెకెడి పిహెచ్ 5 :

నేడు వైసిపి ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - జగ్గంపేట : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఆత్మీయ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు హాజర ుకావాలని ఆ పార్టీ రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రటరీ ఒమ్మి రఘురామ్ కోరారు. గురువారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. జగ్గంపేట నియోజకవర్గ పార్టీలో గందరగోళ పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో నియోజకవర్గానికి ఇంచార్జిగా ఎవరూ వచ్చిన పార్టీ కోసమే పని చేస్తాం అనే వారితో రఘురామ్ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. జగ్గంపేట సాయి బాలాజీ ఫంక్షన్ హాలులో శు క్రవారం మధ్యాహ్నం నిర్వహించే సమావేశానికి ప్రజా ప్రతినిధులు, పార్టీని అభిమానించే వారు హాజరుకావాలని ఆయన కోరారు.

రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకుందాం : కాగిత

విశాలాంధ్ర - బంటుమిల్లి : మన రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవలసిన తరుణం ఆసన్నమైనదని, ప్రతి ఒక్కరి ఆయుధమైన ఓటుతో జగన్ రెడ్డి పాలనకు స్వస్తి పలుకుదామంటూ పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. బంటుమిల్లి మండలం నాగాన్నాచెరువు గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పెడన నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ గురువారం ఇంటింటికి వెళ్లి రాబోయే రోజుల్లో జనసేన, తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేయబోయే వాగ్దానాలను వివరించి బాండ్లు పంపిణీ చేయడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు కూనపరెడ్డి వీరబాబు, చోరంపూడి సర్పంచ్ రేవు గోపాలకృష్ణ, నాగన్న చెరువు గ్రామస్తులు నడ సుబ్బారావు, బాలాజీ, గుబ్బల వెంకటేశ్వరరావు, టీడీపీ యూత్ నాయకులు కళ్యాణ్ పాల్గొన్నారు.

బ్లేడు దొరికింది కత్తి చేజారింది

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : విచిత్రమైన పేర్లతో మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో ఐరన్ దొంగతనం చేస్తున్న ఇద్దరు వ్యక్తుల్లో బుధవారం ఒకరు దొరకగా మరొ కడు జారుకున్నాడు. వివరాల్లోకి వెళితే ఆసుపత్రి ప్రమాణంలో కొంత కాలంగా ఇనుము, ఇనుప సామాన్లు మాయం కావడంతో నిఘా పెట్టడంతో, దొంగతనానికి అవకాశం లేక ఎయిర్ కండిషనర్‌కు ఉన్న కాపర్ వైర్ దొంగతనం జరగడం విధితమే. సెక్యూరిటీ సిబ్బందిలో ఒకరు మఫ్టీలో పేషంట్‌లా తిరుగుతూ పర్యవేక్షించడం ఆ వ్యక్తిని గుర్తించని దొంగలు ఈరోజు ఆసుపత్రి వెనక పైపులు కోస్తుండగా పోలీసుల సహకారంతో వారిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తే ఒక వ్యక్తి దొరికాడు. మరొక వ్యక్తి పారిపోయాడు. విచిత్రం ఏమిటంటే దొరికిన వ్యక్తి పేరు బ్లేడు పారి పోయిన వ్యక్తి పేరు కత్తి. ఈ ఇరువురు బందరు చుట్టుపక్కల ఇనుము దొంగతనం చేసి ఆ డబ్బుతో గంజాయి సేవిస్తారని ఆ క్రమంలో ఇతను విచక్షణ కోల్పోయి బ్లేడుతో తన శరీరాన్ని తానే కోసుకుంటాడని తేలింది. బ్లేడును మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నామని, పారిపోయిన కత్తిని కూడా త్వరలోనే అరెస్ట్ చేస్తామని పోలీసులు తెలిపారు.

అంగన్వాడీ వర్కర్లకు బాసటగా ఉంటా

వెనిగండ్ల రాము

విశాలాంధ్ర - గుడ్లవల్లేరు: రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు తమ డిమాండ్ల కోసం అలుపెరగకుండా ధర్నా నిర్వహిస్తుండగా గుడ్లవల్లేరు మండలానికి చెందిన అంగన్వాడీ కార్యకర్తలకు వెనిగండ్ల రాము మద్దతు తెలిపారు. వారి ఇబ్బందులు అడిగి తెలుసుకుని వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు పరిచాలని కోరారు. అలాగే జీతాలు లేక ఇబ్బంది పడుతున్న మండలంలోని అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించిన వెనిగండ్ల రాము సొంత తోబుట్టువులా నూతన సంవత్సర కానుకగా నూతన వస్త్రాలను గుడ్లవల్లేరు మండల టీడీపీ ఇంఛార్జి కొసరాజు బాపయ్య చౌదరి ఆధ్వర్యంలో గ్రామ టీడీపీ నాయకులచే ప్రతి అంగన్వాడీ కార్యకర్తకు అందించారు. అలాగే భవిష్యత్తులో అంగన్వాడీ కార్య కర్తలకు ఇలాగే బాసట నిలుస్తామని రాము తెలిపారు. దాంతో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలందరూ వెనిగండ్ల రాము తమపై చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు.

దయచూపమంటూ సీఎంకు వేడుకోలు

విశాలాంధ్ర - బంటుమిల్లి : దయచూపవయ్య జగనయ్య అంటు అంగన్వాడి కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి పోష్టు కార్డులు పంపుతూ నిరసన చేశారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం 17వ రోజు సమ్మెలో భాగంగా ముఖ్య మంత్రికి పోస్ట్ కార్డుల ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు ఆయాలు గౌరవనీయుల ముఖ్యమంత్రికి అంటు సమస్యలు, డిమాండ్స్‌తో కూడిన పోస్ట్ కార్డులు పోస్ట్ చేయడం జరిగింది. ప్రజాసంఘాల నాయకులు మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ పోస్ట్ కార్డులు ఉద్యమనేది ఈనాటిది కాదని, స్వతంత్ర పోరాటం నుంచి ఈ కార్యక్రమం ఉందని, మా దేశం మాకు కావాలని మాకు స్వతంత్రం ప్రకటించాలని కోరుతూ బ్రిటిష్ రాణి కి టెలిగ్రాఫర్ పంపించిన సందర్భం కూడా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ పెడన బంటుమిల్లి కుర్తి వెన్ను మండలాల అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర అవనిగడ్డ : కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందె శ్రీరామమూర్తి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీరరాఘవులు గురువారం ఉదయం వంతెన సెంటర్‌లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. దేశ రూపు రేఖలు తీర్చి దిద్ది ప్రతి భారతీయుడి గుండెల్లో నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, నరహరిశెట్టి శ్రీమన్నారాయణ ఉన్నారు.

విద్యావికాస్‌కు ఇంటర్నేషనల్ అవార్డు

విశాలాంధ్ర - గుడివాడ : ఇటీవల ఇండోనేషియాల్ నిర్వహించిన బాలిపెక్ట్ 2023 నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ ఫ్రెండ్‌షిప్ స్టాంపు ఎగ్జిబిషన్‌లో విద్యావికాస్ విద్యార్థులు ప్రదర్శిం చిన పోస్టల్ అడ్మినిస్ట్రేషన్ స్టాంప్స్ సేకరణకు ఇంటర్నేషనల్ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించడం విద్యావికాష్ విద్యార్థుల ప్రతిభ అన్నారు. గురువారం స్థానిక పాఠశాలలో డైరెక్టర్ కొమ్మినేని సాంబశివారావును అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి దేవు నరసింహారావు, పాఠశాల డైరెక్టర్ ముప్పాల సుబ్బారావులు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్టాంప్ ఎగ్జిబిషన్‌లో ఇండియాలో 9 అవార్డులు రావడడం జరిగిందన్నారు. అందులో విద్యావికాస్ సిల్వర్ మెడల్ సాధించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డు పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - గుడివాడ : టిడిపి రాష్ట్ర అధిష్ఠానం అదేశాల మేరకు గురువారం గుడివాడ నియోజకవర్గ ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో పట ్టణం 11వార్డులో బూత్ నంబర్ 78,79,80లో నిర్వహించిన బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముళ్ళపూడి రమేష్‌చౌదరి, నాయకులు సయ్యద్ జబీన్, యూనిట్ ఇంచార్జి కరిములాకల, చంద్రం, సుజాత, మోబిన్, మల్లిక, పాల్గొన్నారు.

'పోస్ట్ కార్డుల ఉద్యమం'

విశాలాంధ్ర - కూచిపూడి : ఈనెల 12 నుంచి మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి చేస్తున్న నిరంతర నిరవధిక సమ్మె, రిలే నిరాహార దీక్ష కార్య క్రమంలో భాగంగా 17వ రోజైన గురువారం ఒక అడుగు ముందుకేసి పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టారు. అంగన్వాడి సిబ్బంది ప్రదర్శనగా తరలి వెళ్లి పోస్ట్ ఆఫీస్ లో సీఎం రాసిన కార్డులను వేశారు.

ప్రాజెక్టు పరిధిలోని మొవ్వఘంటసాల ,చల్లపల్లి మండలాల్లో గల అంగన్వాడి సిబ్బంది ప్రతిపక్ష నాయకునిగా ఉన్న సమయంలో ఇచ్చిన హామీలను అమలుపరచి ఆదుకోవాలని ముఖ్యమంత్రికి తమ లేఖల ద్వారా వేడుకొన్నారు. అనంతరం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.